# ఓట్ చోరీ ప్రచారం.. స్పూఫ్ వీడియో షేర్ చేసిన రాహుల్

**న్యూఢిల్లీ:** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ (%=ఘష్త్రబశ్రీ +ఘఅనష్త్రఱ%) మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. రహస్యంగా, దొంగతనంగా... ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారు' అని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్దిసేపు ఆగి... 'నా ఓటు'.. అని చెబుతాడు. ఆశ్చర్యపోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. 'ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమవుతుంది?' అని ఆయన అడుగుతాడు. 'నకిలీ ఓట్ల ద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయి' అని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు.


TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


# బిహార్ ఓటర్‌ల జాబితా సవరణలపై అభ్యంతరాలు.. ఈసీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :**
ఓట్ల చోరీ జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈసీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ జాబితా తయారీకి సంబంధించి అన్ని దశల్లో రాజకీయ పక్షాలు భాగస్వాములయ్యాయని, కానీ అప్పుడు ఎవరూ సవరణలపై అభ్యంతరాలు చెప్పలేదని పేర్కొంది. ముసాయిదా ఓటర్ జాబితాకు సంబంధించి పత్రాలతో పాటు డిజిటల్ కాపీలను కూడా అన్ని రాజకీయ పక్షాలతో పంచుకుంటామని ఈసీ వెల్లడించింది. జనాలందరికీ అందుబాటులో ఉండేలా అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పెడతామని వెల్లడించింది. ఆ తరువాత అభ్యంతరాలను తెలియజేసేందుకు నెల రోజుల సమయం కూడా ఉంటుందని పేర్కొంది. ఆ తరువాత తుది ఓటర్ జాబితా కూడా రాజకీయ పక్షాలకు అందిస్తామని, అభ్యంతరాలు తెలిపేందుకు రెండు అంచెల అప్పీలు విధానం అందుబాటులో ఉందని పేర్కొంది. ముసాయిదా ఓటర్ జాబితాలను రాజకీయ పక్షాలు వాటి బూత్ స్థాయి ఏజెంట్లు సరిగా పరిశీలించలేదేమోనని అనిపిస్తోందని ఈసీ శనివారం ఓ ప్రకటనలో వ్యాఖ్యానించింది. అప్పట్లో వారు సవరణల గురించి పేర్కొనలేదని వెల్లడించింది. సరైన సందర్భాల్లో సరైన మార్గాల్లో తమ అభ్యంతరాలను లేవనెత్త లేదని పేర్కొంది.


సంపుటి : 1 | సంచిక : 01 | ఆదివారం 17-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.


**హైద్రాబాద్, ఆగస్టు 16 :**
**భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.**



## అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్, ఆగస్టు 16 :**
భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు.ం

వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి.పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి.

# పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

- మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు
- పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ
- ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ



**హైద్రాబాద్, ఆగస్టు 16 :**
కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర్ఖత్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# స్వదేశానికి బయల్దేరిన శుభాన్షు శుక్లా

- ప్రధాని మోదీతో భేటీ అయ్యే అవకాశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :**
భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. రేపు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే.ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తన పోస్టులో రాసుకొచ్చారు. కాగా, శుభాన్షు రేపు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. ఆ తర్వాత ప్రధాని మోదీని కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. అంతేకాదు ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరు..?

**- ఆదివారమే ఎంపిక.. గెలుపు ఇక లాంఛనమే**

**న్యూఢిల్లీ, ఆగస్టు** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామంతో దేశంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా దేశంలో సరికొత్త చర్చకు దారితీసింది. ఈలోగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ఖరారు చేయడంతో భారత చరిత్రలో ఇది రెండవ మధ్యంతర ఉపరాష్ట్రపతి ఎన్నికగా నిలుస్తుంది. ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున.. ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది. తాజాగా జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి.. నిర్ణయాధికా రాన్ని కూటమి పెద్దన్న భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వానికే అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ నిర్ణయాధికారాన్ని కట్టబెడుతూ తీర్మానం కూడా చేశారు. అంటే పార్లమెంట్ ఉభయసభల్లో సభా నాయకులుగా ఉన్న ఈ ఇద్దరు ప్రభుత్వ శాసన వ్యూహాల్లో కీలక పాత్ర పోషిస్తున్నందున భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిని ఎన్నుకునే అధికారాన్ని కట్టబెట్టారు. అయితే బీజేపీలోని అత్యుతన్న నిర్ణయాత్మక విభాగం (బీజేపీ పార్లమెంటరీ బోర్డు) ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం ఈ నెల 17న (ఆదివారం) సాయంత్రం గం. 6.00కు సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో ఎవరున్నారన్న చర్చ ఊపందుకుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక పార్లమెంట్



ఉభయ సభల ఎంపీలు కలిసి ఓటు వేసే అరుదైన సందర్భాలలో ఒకటిగా నిలుస్తుంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ ఎన్నిక జరగనుంది. ఇటువంటి ఎన్నికల్లో పార్టీల సంఖ్యాబలాలు ముఖ్యమైనవి. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఎన్డీఏకు అత్యంత సౌకర్యవంతమైన ఆధిక్యం ఉంది. ఈ పరిస్థితుల్లో అధికార కూటమికి గెలుపు వ్యూహాలను పదనుపెట్టి సంఖ్యాబలాన్ని కూడగట్టాల్సిన అవసరం లేదు. కానీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో ఒక రాజకీయ సందేశాన్ని పంపాల్సి ఉంటుంది. ప్రాంతం, కులం, భావజాల మూలాలు, కూటమి లెక్కలను సమన్వయం చేయడంతో పాటు ఇంకా అనేక సమీకరణాలను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది.

# మార్వాడీలు మనలో ఒకరు

**వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు : మహేశ్ కుమార్ గౌడ్**

**హైద్రాబాద్, ఆగస్టు 16 :**
మార్వాడీ గో బ్యాక్ అంశంపై, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని



ఆయన తేల్చి చెప్పారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ.. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇస్తామనే హామీతోనే పార్టీలో తిరిగి చేర్చుకున్నారని, తాను పార్టీలో చేరినప్పుడు ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనే విషయం తెలియదా అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ పైవిధంగా స్పందించారు.

## తెలంగాణకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్

- అతిభారీ వర్షాలు కురవచ్చని హెచ్చరిక



**హైద్రాబాద్, ఆగస్టు 16 :**
తెలంగాణలో ఈ నెల 19 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అల్పపీడన ప్రాంతం ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతుందని.. దీనికి అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడి ఈ నెల 18న గుజరాత్ మీదుగా అవశేష ఉపరితల ఆవర్తనంగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, నిర్మల్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసినట్లు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయంటూ రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

# 30 ఏళ్లుగా ఏపీలో ఉగ్రవాదులు..

### - అరెస్ట్ చేసిన ఐబీ అధికారులు



**సత్యసాయి:** జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది మహ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘా వర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు.

**ఇంకా ఉగ్రవాదులు ఉన్నారు..**

ధర్మవరంలో మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సీమీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.

**ఏసీ మెకానిక్‌లుగా ఉగ్రవాదులు..**

ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సీమీకి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అదుపులోకి తీసుకున్నట్లు గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు చెప్పుకొచ్చారు.

**తెరవెనక కుట్రలు..**

రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు ఐబీ అధికారులు వెల్లడించారు. 2011లో బీజేపీ అగ్రనేత ఎల్కే ఆడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర చేశారని పేర్కొన్నారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూ మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ.. 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులను తెలిపారు.

**నిఘా పెంచిన ఏపీ పోలీసులు...**

మే 18న విజయనగరంలో ఉగ్ర కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న సిరాజ్, సమీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఉగ్ర కార్యకలాపాలపై ఏపీ పోలీసులు , సంయుక్తంగా విచారణ చేపట్టింది. విజయనగరం, హైదరాబాద్, బెంగుళూరు, తమిళనాడులో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు చెప్పారు. అహీం అనే సంస్థతో ఉగ్ర కార్యకలాపాల విస్తృతికి సిరాజ్, సమీర్ స్లీపర్ సెల్స్ ఏర్పాటు చేశారని దర్యాప్తు బృందాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. ముస్లిం మహిళలను వివాహం చేసుకున్న ఇతర మతస్తులను హతమార్చాలి అన్నది సిరాజ్ పథకంలో ఓ భాగమని నిర్ధారణలో తేలిందని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదం వైపు యువతను మళ్లేంచేందుకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారని ఐబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# ఉచిత ప్రయాణం అని చెప్పి.. మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారు

### - వైసీపీ మహిళా నేత ఫైర్



ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా వైఎస్ జగన్‌పై మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి నిప్పులు చెరిగారు. చెల్లితో రాఖీ కట్టించుకోలేని వాడు ఇప్పుడు మహిళల గురించి నీతులు చెబుతున్నాడని లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్న (చంద్రబాబు)కు రాఖీ కట్టారా అని నిలదీశారు. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్న ఎప్పుడైనా పిలిచారా అని ప్రశ్నించారు. హెరిటేజ్‌లో మీ నాన్న మీ మేనత్తలకు ఎంత వాటా ఇచ్చారని నిలదీశారు. అసలు మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత నారా లోకేశ్‌కు ఉందా అని నిప్పులు నెరిగారు. పవన్ కల్యాణ్ తల్లిని పది కోట్లు ఖర్చు చేసి మరీ లోకేశ్ తిట్టించలేదా అని ప్రశ్నించారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించలేమని.. ఇదో ఉత్తుత్తి డ్రామా అని వైసీపీ నేతలు అనేవాళ్లని.. ఇప్పుడు వాళ్లు తమ తలలు ఎక్కడ పెట్టుకుంటారని లోకేశ్ చేసిన విమర్శలపైనా వరుదు కల్యాణి తీవ్రంగా మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలను మోసం చేశారని విమర్శించారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకశ్ కలిసి మహిళలను మోసం చేశారని.. ఉచిత బస్సు పేరుతో మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారని ఆరోపించారు. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో, అది కూడా కొన్ని ప్రాంతాల్లోనే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని హామీ ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారని మండిపడ్డారు. సీఎం అంటే చీటింగ్ మాస్టర్‌గా మార్చేశారని చంద్రబాబును వరదు కల్యాణి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 16 రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం కింద పది, 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదని తెలిపారు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా అని ప్రశ్నించారు. తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం, విజయవాడకు ఉచిత బస్సు ప్రయాణం లేదని పేర్కొన్నారు. అంటే రెండున్నర కోట్ల మంది మహిళలను మోసం చేసినట్లే కదా అని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ప్రత్యేక విమానాల ఖర్చులను తగ్గించుకుంటే మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించవచ్చని స్పష్టం చేశారు.

# వైఎస్ భారతి కూడా ఫ్రీ బస్సులో ప్రయాణించవచ్చు

### - మాజీమంత్రి కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు.వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.

# ఏపీపై వరుణుడి దండయాత్ర

### మరో మూడు రోజులు తట్టుకోవాల్సిందే




దక్షిణ ఒడిశా, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఆంధ్రప్రదేశ్‌పై అల్పపీడన ప్రాంతం ఈరోజు ఉదయం(ఆగస్టు 16, 2025) 08:30 గంటలకు సమయానికి దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాలలో కొనసాగుతోంది. అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తు వరకు విస్తరించి, నైరుతి దిశగా వంగి ఉంటుంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదిలి.. క్రమంగా బలహీనపడి ఆగస్టు 18 ఉదయం గుజరాత్ మీదుగా అవశేష ఉపరితల ఆవర్తనంగా చేరుకునే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి ఇప్పుడు జైసల్మేర్, జోధ్‌పూర్, కోట, గుణ, బేతుల్ గుండా దక్షిణ ఛత్తీస్‌గఢ్, విశాఖపట్నం మీదుగా వెళుతూ.. అక్కడి నుంచి తూర్పు-ఆగ్నేయం వైపు తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు అల్పపీడన ప్రాంతం కేంద్రం వరకు విస్తరించి ఉంది. ఈశాన్య అరేబియా సముద్రం నుంచి ఉత్తర మహారాష్ట్ర మీదుగా దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా అల్పపీడన ప్రాంతంతో సంబంధం ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు ద్రోణి వ్యాపించి, సగటు సముద్ర మట్టానికి 1.5 4.5 కి.మీ మధ్య దక్షిణం వైపు వంగి ఉంది. వాయువ్య, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, 2025 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 - 50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

# సముద్ర గర్భంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

**- చూస్తే సెల్యూట్ చేయాల్సిందే..**

**- 50 అడుగుల లోతు సముద్ర గర్భంలో జాతీయ జెండా నీటిలో రెపరెపలాడింది.**



విశాఖలో స్కూబా డ్రైవర్లు దేశభక్తిని వినూత్నంగా చాటుకున్నారు. మువ్వన్నెల జెండాను సముద్ర గర్భంలో ఆవిష్కరించారు. 79 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా.. 50 అడుగుల లోతు సముద్ర గర్భంలో జాతీయ జెండా నీటిలో రెపరెపలాడింది. మాజీ నేవీ సబ్ మెరైనర్, స్కూబా ఇన్స్ట్రక్టర్ బలరాం నాయుడు నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం ఈ ఘనతను సాధించారు. దాదాపు అరగంట పాటు జాతీయ జెండాతో విహరించి సెల్యూట్ చేశారు. అదికూడా జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో ఇటీవల గుర్తించిన పగడపు దిబ్బల ప్రదేశంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఋషికొండ తీరానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో.. వెళ్లి సముద్రంలో డైవ్ చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేళ దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ విడుదల నుంచి సముద్రాన్ని కాపాడాలంటూ పిలుపునిచ్చారు. దాదాపు అరగంట పాటు సముద్రంలోనే జాతీయ జెండాతో ఉన్నారు. ఈ మొత్తం కార్యక్రమానికి దాదాపు రెండు గంటల సమయం పట్టిందని.. సముద్రంలో అరగంట పాటు జాతీయ జెండా ప్రదర్శించామని బలరామ్ నాయుడు టీవీ9 కి వివరించారు. జాతీయ జెండాను తీసుకెళ్లడం సముద్రంలో 50 అడుగుల లోతులో ఆవిష్కరించడం తో పాటు.. అక్కడ వరకు స్కూ బా డైవింగ్ కిట్లతో వెళ్లి.. ఈ అద్భుత ఘట్టాన్ని కెమెరాలో షూట్ చేయడం మరో విశేషం.

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అతి తాత్కాలికమే..

### - వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో రిగ్గింగ్ చేసి టీడీపీ గెలిచిందని వైసీపీ ఆరోపిస్తున్న వేళ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా.. అది తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ధర్మం ఎంత నెమ్మదిగా వెళ్లినా అది శాశ్వతమని స్పష్టం చేశారు. శ్రీకృష్ణుని జీవితమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణాష్టమని సందర్భంగా వైఎస్ జగన్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగానే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అక్రమాల గురించి ఆయన పరోక్షంగా స్పందించారు. పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట ZPTC సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని ఇటీవల జగన్ ఆరోపించారు.

# స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు..

## ఫెస్టివల్ సీజన్‌లో వినియోగదారులపై ప్రభావం

ఫుడ్ లవర్స్ కి కీలక అలర్ట్. ఎందుకంటే ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ, హై డిమాండ్ ప్రాంతాల్లో తన ఫీజును 17% పెంచి రూ.14కి చేర్చింది. ఇది పండుగ సీజన్‌లో పెరిగిన డిమాండ్ కారణంగా తాత్కాలిక చర్య అని చెబుతున్నారు. స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు..ఫెస్టివల్ సీజన్‌లో వినియోగదారులపై ప్రభావం మీరు గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తే బిల్ కొంచెం ఎక్కువగా అనిపించిందా? దీనికి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇండియాలో అగ్రగామిగా ఉన్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ, పలు ప్రాంతాల్లో తన ఫీజును రూ. 14కి పెంచింది . ఇది దాదాపు 17% పెంపు. కానీ ఇది తాత్కాలిక చర్య అని కంపెనీ చెబుతోంది. ఫెస్టివల్ సీజన్ సమయంలో కొన్ని హై డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ఆర్డర్లను హ్యాండిల్ చేయడం కోసం ఈ ఫీజు పెంపు చేసినట్టు తెలుస్తోంది. ఇది లాంటి సర్జ్ ప్రైసింగ్ విధంగా అనిపించవచ్చు.

**మొదట రూ.2, కానీ ఇప్పుడు**

స్విగ్గీ చెబుతోందే ఇది స్థిరమైన మార్పు కాదు. పండుగల సమయంలో మాత్రమే అమలవుతోంది. దీని తర్వాత అదే విధంగా కొనసాగుతుందా లేదా అనేది ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్లాట్‌ఫారమ్ ఫీజు 2023లో మొదట ప్రవేశపెట్టినప్పుడు కేవలం రూ. 2 మాత్రమే. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో అది రూ. 14కి చేరింది, అంటే 600% పెరిగింది. ఇది చిన్నదిగా అనిపించిన ఫీజు ఇప్పుడు బాగా పెరిగింది. ప్రత్యర్థి జొమాటో మాత్రం తన ఫీజును ఇప్పటికీ రూ. 10 వద్ద కొనసాగిస్తోంది.

**ఇదొక స్థాయిలో మార్పు**

ఇది ఒక్క స్విగ్గీ విషయంలోనే కాదు. ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ రంగంలో మొత్తం చూస్తే లాంటి సంస్థలు కూడా ప్లాట్‌ఫామ్ లేదా హ్యాండ్లింగ్ ఫీజులను




మెల్లిగా పెంచుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫీజులు రూ. 9 నుంచి రూ. 15 వరకు ఉన్నాయి. ఇది సగటు ఆర్డర్ విలువలో ఇది 1% నుంచి 3% వరకూ ఉంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఈ ఫీజులు పెరిగినా కూడా వినియోగదారుల ఆర్డర్లు తగ్గడం లేదు.

**పేర్లు మారినా ఉద్దేశం ఒకటే**

ఒక్కో యాప్ ఒక్కో పేరుతో ఫీజులను చూపిస్తుంటుంది. హ్యాండ్లింగ్ ఫీజు, కన్వీనియెన్స్ ఛార్జ్ లేదా స్మాల్ ఆర్డర్ ఫీజు. వీటి ఉద్దేశం మాత్రం ఒక్కటే, రెవెన్యూ పెంచుకోవడం. స్విగ్గీ, జొమాటో లాంటి కంపెనీలు ఒక్కో ఆర్డర్ పై రూ. 5 ఫీజు పెంచినా, లక్షల ఆర్డర్ల స్థాయిలో చూస్తే ఇది కోట్ల ఆదాయంగా మారుతుంది. గతంలో ఈ కంపెనీలు డిస్కౌంట్లు, ఫ్రీ డెలివరీలతో కస్టమర్లను ఆకర్షించేవి. ఇప్పుడు వారు ప్రాఫిట్ చేయాలనే దిశగా మారుతున్నట్లుగా అనిపిస్తుంది.

# మీ లోన్ ఇంకా మంజూరు కాలేదా..

## ఇవి పాటించండి, వెంటనే అప్రూవల్




మీరు లోన్ కోసం అప్లై చేసినా కూడా ఇంకా మంజూరు కాలేదా. ఇలాంటి క్రమంలో మీరు కొన్ని విషయాలను తప్పకుండా తెలుసుకోవాలి. లోన్ అప్లై చేసే ముందు కొన్ని విషయాలు పాటించడం ద్వారా మీరు వేగంగా రుణం పొందే అవకాశం ఉంటుంది. మీరు చేసే చిన్న చిన్న తప్పులు మీకు లోన్ ఆలస్యంగా వచ్చేలా చేస్తాయి. అయితే ఆ తప్పులు ఏంటి, ఏం చేయకుండా ఉండాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**1. అసంపూర్తి డాక్యుమెంట్లు**

లోన్ అప్లై చేసేటప్పుడు సాధారణ తప్పు డాక్యుమెంట్ల సమర్పణలో జరుగుతుంది. ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఆదాయ రుజువు, బ్యాంక్ స్టేట్‌మెంట్ లేదా ఇతర ముఖ్యమైన పత్రాలు అసంపూర్తిగా ఉంటే, బ్యాంకు మీ అప్లికేషన్‌ను తిరస్కరించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. ఇలాంటి సమయంలో బ్యాంకు అడిగిన అన్ని డాక్యుమెంట్ల లిస్టును ముందుగా తెలుసుకుని, సరిగ్గా సమర్పించండి. డాక్యుమెంట్ల శాలరీ స్లిప్, స్టేట్ మెంట్ సహా అన్ని వివరాలను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుని సమర్పించండి.

**2. సిబిల్ స్కోర్ సమస్యలు**

మీ సిబిల్ స్కోర్ లోన్ మంజూరులో కీలక పాత్ర పోషిస్తుంది. 750 కంటే తక్కువ స్కోర్ ఉంటే, బ్యాంకులు మీ అప్లికేషన్‌ను సీరియస్‌గా తీసుకుంటాయి. క్రెడిట్ కార్డ్ బిల్లులు ఆలస్యంగా చెల్లించడం, గతంలో తీసుకున్న లోన్ల రీపేమెంట్‌లో జాప్యం వంటివి సిబిల్ స్కోర్‌ను దెబ్బతీస్తాయి. లోన్ అప్లై చేయడానికి ముందే మీ సిబిల్ స్కోర్‌ను చెక్ చేసుకోండి. ఒకవేళ స్కోర్ తక్కువగా ఉంటే, క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఇతర ఈఎంఐలను చెల్లించి స్కోర్ పెంచుకున్న తర్వాత అప్లై చేయండి.

**3. తప్పుడు సమాచారం**

అప్లికేషన్ ఫారమ్‌లో తప్పుడు సమాచారం ఇవ్వడం మరో పెద్ద తప్పు. ఉదాహరణకు మీ ఆదాయం, ఉద్యోగ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని తప్పుగా ఇస్తే, బ్యాంకు వెరిఫికేషన్ సమయంలో మీ అప్లికేషన్‌ను తిరస్కరిస్తారు. ఎల్లప్పుడూ నిజాయితీగా సమాచారం ఇవ్వండి. బ్యాంకు అధికారులతో సంప్రదించి, మీ సమాచారం సరిగ్గా ఉందని నిర్ధారించుకోండి.

**4. లోన్ గురించి స్పష్టత లేకపోవడం**

చాలామంది తమకు ఏ రకమైన లోన్ అవసరమో స్పష్టంగా నిర్ణయించుకోకుండా అప్లై చేస్తారు. ఉదాహరణకు హోమ్ లోన్, పర్సనల్ లోన్, బిజినెస్ లోన్ ప్రతి లోన్‌కు భిన్నమైన అర్హతలు, డాక్యుమెంట్లు అవసరం అవుతాయి. మీ అవసరాలను బట్టి లోన్ రకాన్ని ఎంచుకోండి. బ్యాంకు అధికారులతో లేదా ఫైనాన్షియల్ అడ్వైజర్‌తో మాట్లాడి సరైన లోన్ ఎంపిక చేసుకోండి.

**5. ఎక్కువ లోన్ అప్లికేషన్లు**

ఒకేసారి అనేక బ్యాంకులలో లోన్ కోసం అప్లై చేయడం వల్ల కూడా ఇబ్బందులు వస్తాయి. ఇది మీ సిబిల్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాంటి క్రమంలో బ్యాంకులు మిమ్మల్ని ఆర్థికంగా అస్థిరంగా భావించవచ్చు. అందుకే ఒకటి లేదా రెండు బ్యాంకులలో మాత్రమే అప్లై చేయండి. మీ అప్లికేషన్ తిరస్కరిస్తే, కారణాలను తెలుసుకుని తర్వాత కొన్ని రోజులకు అప్లై చేయండి .

**6. ఆర్థిక ప్రణాళిక లేకపోవడం**

లోన్ తీసుకునే ముందు దానిని ఎలా తిరిగి చెల్లించాలనే ప్రణాళిక కూడా చాలా ముఖ్యం. బ్యాంకులు మీ ఆర్థిక స్థిరత్వాన్ని, రీపేమెంట్ సామర్థ్యాన్ని చెక్ చేస్తాయి. మీ ఆదాయం, ఖర్చుల వివరాలను తెలుసుకుంటాయి. మీ ఖర్చులు ఎక్కువగా ఉంటే కూడా లోన్ వచ్చే ఛాన్స్ తక్కువగా ఉంటుంది. ఇవన్నీ కూడా సరిగ్గా ఉంటే మీకు లోన్ వెంటనే మంజూరు అవుతుంది

# పతంజలి ఫుడ్స్ డబుల్ బొనాంజా..

## - 100 షేర్లకు 150 షేర్లు.. రూ. 2 డివిడెండ్.. మీరూ కొన్నారా.?




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో అదరగొట్టింది. కంపెనీ ఆదాయం, లాభాలు గణనీయంగా పెరిగాయి. అయితే పట్టణ మార్కెట్లలో డిమాండ్ తగ్గడంతో పాటు ప్రాంతీయ బ్రాండ్ల నుంచి పోటీ పెరిగినట్లు కంపెనీ తెలిపింది. అయితే గ్రామీణ మార్కెట్లలో మాత్రం డిమాండ్ స్థిరంగా ఉందని చెప్పింది. పతంజలి ఫుడ్స్ కార్యకలాపాల ద్వారా మొత్తం రూ. 8,899.70 కోట్లు ఆదాయాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ. 7,177.17 కోట్లతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. కంపెనీ స్థూల లాభం 23.81శాతం పెరిగి రూ. 1,259.19 కోట్లుగా నమోదైంది. పన్నుల తర్వాత నికర లాభం రూ. 180.39 కోట్లుగా ఉంది. ఇది మొత్తం ఆదాయంలో 2.02శాతం.

ఈ విభాగాల నుంచి ఆదాయం ,కంపెనీ ఆదాయంలో ఎడిబుల్ ఆయిల్ ప్రధాన పాత్ర పోషించింది.

ఎడిబుల్ ఆయిల్ : రూ. 6,685.86 కోట్లు

షాపింగ్ ట్రెండ్


ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో పట్టణ వినియోగదారులు తక్కువ ధర కలిగిన లేదా చిన్న ప్యాక్‌ల వైపు మొగ్గు చూపుతున్నారని.. అదే సమయంలో ప్రాంతీయ బ్రాండ్లకు ఆదరణ పెరుగుతోందని పతంజలి తెలిపింది. ఈ ట్రెండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పతంజలి చిన్న ప్యాక్‌లు, విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ ఆహార ఉత్పత్తులలో వృద్ధిని సాధించింది. “సమృద్ధి అర్బన్ లాయల్టీ ప్రోగ్రామ్” వంటి కార్యక్రమాలు కూడా కస్టమర్లను నిలబెట్టుకోవడంలో సహాయపడ్డాయి.

డివిడెండ్ బోనస్ షేర్లు

జూన్ త్రైమాసిక ఫలితాలతో పాటు, పతంజలి ఫుడ్స్ 2025 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.2 తుది డివిడెండ్ ప్రకటించింది. ఈ డివిడెండ్‌కు రికార్డు తేదీగా సెప్టెంబర్ 3ను నిర్ణయించారు. ఈ తేదీ నాటికి షేర్లు కలిగిన వాటాదారులు డివిడెండ్ పొందేందుకు అర్హులు. ఇప్పటికే జూలై నెలలో కంపెనీ 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రకటించింది. అంటే వాటాదారులు తమ వద్ద ఉన్న ప్రతి ఒక షేరుకు రెండు కొత్త షేర్లను ఉచితంగా పొందుతారు. అయితే ఈ బోనస్ షేర్ల రికార్డు తేదీని ఇంకా ప్రకటించలేదు.

# ఐపీవోకి ఆర్ఎస్‌బీ రిటైల్..

## - రూ.1,500 కోట్ల నిధుల సేకరణలో సంస్థ




**హైదరాబాద్, :** ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# 2050 నాటికి కోటి రూపాయల విలువెంత

## ద్రవ్యోల్బణం ఎందుకు పొదుపును హరిస్తుంది?



ఇవాళ మీరు కోటి రూపాయలు సంపాదిస్తే అది ఒక పెద్ద మొత్తం అని మీరు భావించవచ్చు. కానీ, 2050 నాటికి ఈ కోటి రూపాయల విలువ ఎంత ఉంటుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ద్రవ్యోల్బణం కారణంగా ఈ రోజు ఉన్న కోటి రూపాయల విలువ కేవలం రూ. 29.53 లక్షలకు పడిపోవచ్చు. ఈ నేపథ్యంలో, ద్రవ్యోల్బణాన్ని అధిగమించి ఆర్థిక భద్రత పొందడానికి సరైన పెట్టుబడి ప్రణాళిక ఎంత అవసరమో తెలుసుకుందాం. ద్రవ్యోల్బణం అంటే వస్తువులు, సేవల ధరలు పెరిగి, డబ్బు కొనుగోలు శక్తి తగ్గడం.గత 20-25 సంవత్సరాలలో భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 6% కంటే ఎక్కువగా ఉంది. అయితే, రాబోయే 25 సంవత్సరాలకు ఇది సగటున 5% ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ 5% ద్రవ్యోల్బణం రేటుతో లెక్కించినట్లయితే, ఈ రోజు ఉన్న కోటి రూపాయల విలువ 2050 నాటికి కేవలం రూ. 29.53 లక్షలకు సమానంగా ఉంటుంది. అంటే, ఈ రోజు కోటి రూపాయలకు లభించే వస్తువులు, సేవలు 25 సంవత్సరాల తర్వాత పొందడానికి సుమారు రూ. 3.4 కోట్లు అవసరమవుతాయి. ఉదాహరణకు, ఈ రోజు మీ కుమార్తె వివాహం కోసం కోటి రూపాయలు ఖర్చు చేస్తే, 25 సంవత్సరాల తర్వాత అదే స్థాయి వివాహానికి సుమారు రూ. 3.4 కోట్లు అవసరమవుతాయి. ద్రవ్యోల్బణం మీ పొదుపును నెమ్మదిగా హరించి వేస్తుందని ఇది స్పష్టంగా చూపిస్తుంది. ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి 5 సురక్షితమైన పెట్టుబడి మార్గాలు మీ పెట్టుబడులు ద్రవ్యోల్బణం కంటే ఎక్కువ రాబడిని అందించాలి. మీ లక్ష్యం సురక్షితమైన, స్థిరమైన రాబడి అయితే, ప్రభుత్వ పథకాలు, బ్యాంక్ ఆధారిత పెట్టుబడులు ఉత్తమమైనవి. ఆగస్టు 2025 నాటికి ఉన్న వడ్డీ రేట్లతో కొన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికలను పరిశీలిద్దాం.


# తగ్గుతున్న బంగారం ధరలు..

## - హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి.. ఇటీవల బంగారం ధర పది గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. వెండి కూడా అదే బాటలో కొనసాగుతోంది. వాస్తవానికి బంగారం, వెండి ధరలలో నిరంతరం మార్పు ఉంటుంది. కొన్నిసార్లు పెరుగుతూ, మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతూ ఉంటాయి.. గత నాలుగు రోజుల క్రితం రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధర.. తగ్గుతూ వస్తోంది.. ఆగస్టు 16 శనివారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం ధర స్వల్పంగా తగ్గగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.1,01,230 గా ఉంది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.92,790 కి చేరుకుంది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,16,200లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ప్రధాన నగరాల్లో బంగారం ధరలు.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,01,230 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,790 ఉంది.

# సర్ధార్ సర్వాయి కి అవమానం...

**సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులు గైర్హాజరు మత్లాంబేంటి?**
**కమిటీలు కాస్త పార్టీలు గా మారి హైజాక్ ... విగ్రహ నాణ్యత పై గౌడన్నల విముకత**
**- పాపన్న విగ్రహం నుంచి జారి పోయిన ఖడ్గం విగ్రహంలో నాణ్యత లేదనేది వాదన**





తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 16:
తెలంగాణ బహుజన వీరుడు అన్ని కులాలకు ఆదర్శంగా నిలిచినా సర్ధార్ గౌడ్ సబ్ కి మానుకోట జిల్లాలో అవమానకరంగా విగ్రహ ఆవిష్కరణ జరిగిందని , గుసగుసలు వినిపిస్తున్నాయి , ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిధులుగా అధికార పార్టీ సారధులు రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత మహేష్ కుమార్ గౌడ్ రావాల్సి ఉండగా సమయ భావమా ! లేక సమన్వయ లోపం తెలియాదు కానీ రాష్ట్ర నేతలు రాలేక పోయారు , రాష్ట్ర నేతలు వస్తున్నారని గ్రామా గ్రామాన పెద్ద ఎత్తున జన సమీకరణ కు ప్లాన్ చేసిన అంత సక్సెస్ కాలేకపోయారు దీని కారణం విగ్రహ ఆవిష్కరణ కమిటీ మండల, గ్రామ కమీటీలను సమన్వయంతో కలుపుకు పోలేదని చర్చ జరుగుతోంది. కొంత మంది తమ స్వార్థం కోసం తమ ఇష్టానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారని మాట్లాడుకోవడం విశేషం. గౌడ పెద్దలను ప్రక్కన పెట్టి స్వంత నిర్ణయాలు తీసుకున్నారని బహుజన వీరున్ని విగ్రహం ఏర్పాటులో పార్టీ రాజకీయాలు చేరడం పార్టీ నాయకులు హైజాక్ చేసే వ్యవహారంలోనే తలమునకలయ్యారు తప్ప ఆవిష్కరణ పై ద్రుష్టి పెట్టలేకపోయారని, ఇక ముఖ్యమైన గౌడ్ సాబ్ విగ్ర నాణ్యత లో డొల్ల తనమే కనిపించింది, చిన్న పల్లేలు గ్రామాల్లో సర్ధార్ విగ్రహం చూపరులను ఆకట్టుకుంటే మానుకోట లో ఏర్పాటు చేసిన విగ్రహం అంత డొల్లగానే ఉందని గౌడన్నలు వాపోతున్నారు , ముఖ్యంగా విగ్రహ ఏర్పాటు స్థలం నుంచి మొదలు ఆవిష్కరణ వరకు లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి . ముఖ్యంగా విగ్రహం చూపరులకు చిన్నగా ఉందని సర్దార్ దృఢకాయుడు అయన గుర్రం మీద కూర్చుంటే మేలు జాతి గుర్రమే చిన్నగా కనిపించేది అని చరిత్ర చెబుతుంది కానీ మానుకోట విగ్రహం మాత్రం గుర్రం పెద్దగా ఉండి సర్దార్ చిన్నగా మారిపోయారు , ఇక ఎవరికి కనిపించని విధంగా ఓ మూలకు ఏర్పాటు చేసారని . భారత దేశంలో గొప్ప పోరాట యోధుడు విగ్రహం ఆవిష్కరణ కు ముందే ప్రధానమైన ఖడ్గం జారీ పోవడం అప్రతిష్ట అని చర్చించుకోవడం విశేషం. తూతూ మంత్రంగా కత్తిని అతికించారు. మరో విశేషం అంటే అతిథులు మాట్లాడుతూ ఉన్న సమయంలో గౌడన్నలు స్థభా స్థలి వదిలి పోవడం నాయకత్వం లోపం స్పష్టంగా కనిపించింది. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఉన్న సమయంలో అందరూ వెళ్ళిపోవడం గమనార్హం. అంటే ఏ పార్టీలు హైజాక్ చేశాయో చెప్పకనే తెలుస్తుంది బహుజన వీరుడు సర్ధార్ విగ్రహ ఆవిష్కరణలో ఇదో అపవాదుగా మిగిలుతుందనే గౌడ సామాజికవర్గ నేతలు చర్చించుకుంటున్నారు .



# దేశానికి భద్రతా కవచం..

**- 2035 నాటికి రంగంలోకి సుదర్శన చక్ర.**



**న్యూఢిల్లీ, ఆగస్టు 16**
శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. 2035 నాటికల్లా ఈ భద్రతా కవచం పనిచేయడం ప్రారంభిస్తుందని, దేశాన్ని శత్రుదుర్భేధ్యంగా మారుస్తామని ప్రకటించారు. ఈ సుదర్శన చక్రం అనేది దీర్ఘ-శ్రేణి రాడార్లు, ఉపగ్రహాల నుంచి నిఘా ఇన్‌పుట్‌లు, విమానాలు, యూఏవీలు, దీర్ఘ-శ్రేణి ఇంటర్ సెప్టర్ క్షిపణుల సంక్లిష్ట కలయిక. మన దేశం వైపు ప్రత్యర్థుల నుంచి వచ్చే వైమానిక ముప్పు దేన్నైనా తటస్థీకరించగలదు. ఈ సుదర్శన చక్రం భారత దేశ గగనతలాన్ని శత్రు క్షిపణులు, డ్రోన్‌లు, రాకెట్ల నుంచి రక్షిస్తుంది. అదే సమయంలో ఆ దాడికి ప్రతీకారం కూడా తీర్చుకుంటుంది. శత్రువుపైకి మిసైళ్లను సంధిస్తుంది.ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, సాయుధ డ్రోన్‌లను సుదర్శన చక్రం భారీగా ధ్వంసం చేసింది. ఇలాంటి భద్రతా కవచాలను దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొన్ని నెలల క్రితం ఇరాన్ ప్రయోగించిన 500 బాలిస్టిక్ క్షిపణులలో 498ని ఇజ్రాయెల్ ఈ తరహా వ్యవస్థ ద్వారానే న్యూట్రలైజ్ చేయగలిగింది. భారతదేశం ఇప్పటికే అధునా తన రాడార్ సామర్థ్యాన్ని నిర్మించుకుంది. అయితే వివిధ శ్రేణులు, విభిన్న ఎత్తుల నుంచి వచ్చే క్షిపణులను ఎదుర్కోవడానికి బహుళ శ్రేణి ఇంటర్ సెప్టర్‌లను అభివృద్ధి చేసుకోవాలి. మిషన్ సుదర్శన్ చక్ర కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా తిరిగి దాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. అయితే శత్రు దేశ టార్గెట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించే స్వల్ప, మధ్యస్థ, దీర్ఘ శ్రేణి బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. సముద్రం, భూమి నుంచి శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత నావికాదళానికి దీర్ఘ శ్రేణి క్షిపణులు కూడా అవసరం.


# పుంభావ సరస్వతి వానమామలై

తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలాతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్య సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంథస్థం చేయడం విశేషమే మరి. వానమామలై (1914-1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించు కున్నారు. ఈయన అన్నలైన వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథా చార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజువంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా. ఆయన సహజ పాండిత్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు. 1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం, రాత్నాభిషేకం,1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు. అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి, ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన, ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు. "పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము". మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే.అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది.ఆయన వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరులోనే. 'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు. ఇతని శతజయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తితోనే కడదాకా జీవించి,1984, అక్టోబరు 30నఈ లోకాన్ని వీడి వెళ్ళారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరం
# ఒప్పుకున్న డాక్టర్ నమ్రత

**- సరోగసీ పేరుతో భారీ మోసానికి పాల్పడినట్లు అంగీకారం**
**- గర్భిణులకు డబ్బు ఆశచూపి శిశువుల కొనుగోలు**
**- ఒక్కో శిశువును రూ. 20 నుంచి 30 లక్షలకు విక్రయం**
**- విజయవాడ, విశాఖ, సికింద్రాబాద్‌లలో ఫెర్టిలిటీ సెంటర్లు**
**- గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు వెల్లడి**

**సికింద్రాబాద్ ఆగస్టు 16 :**



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డాక్టర్ నమ్రత, విచారణలో తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. సరోగసీ ముసుగులో ఆమె నడిపిన శిశువుల క్రయవిక్రయాల దందాకు సంబంధించిన షాకింగ్ నిజాలు ఆమె వాంగ్మూలంతో బయటపడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, డాక్టర్ నమ్రత ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని ఈ మోసాలకు పాల్పడ్డారు. సికింద్రాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నంలోనూ ఫెర్టిలిటీ సెంటర్లను నిర్వహిస్తూ, సంతానం లేని దంపతులను లక్ష్యంగా చేసుకున్నారు. సరోగసీ ద్వారా పిల్లలను అందిస్తామని నమ్మించి, వారి నుంచి రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు ఆమె అంగీకరించారు. ఈ దందా కోసం ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకుని, ఆర్థికంగా వెనుకబడిన గర్భిణులను గుర్తించేవారని విచారణలో తేలింది. వారికి డబ్బు ఆశ చూపి, ప్రసవం తర్వాత బిడ్డను తమకు అప్పగించేలా ఒప్పందాలు చేసుకునేవారు. అలా కొనుగోలు చేసిన శిశువులను, తమ వద్దకు వచ్చిన దంపతులకు సరోగసీ ద్వారా జన్మించినట్లుగా నమ్మించి అప్పగించేవారని డాక్టర్ నమ్రత తన నేరాంగీకార పత్రంలో పేర్కొన్నట్లు సమాచారం. తనపై గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆమె ఒప్పుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపి, నెట్‌వర్క్‌లోని ఇతర సభ్యులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# పనిచేయని మరో 7 గేట్లు..

**- తుంగభద్ర డ్యామ్‌కు పొంచిఉన్న ముప్పు**

**బెంగళూరు, ఆగస్టు 16**
కర్ణాటక హొస్పేటలోని తుంగభద్ర జలాశయం మరోసారి ప్రమాదపుటంచున నిలిచింది. గతేడాది ఇదే నెలలో వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకోపోయిన విషయం తెలిసిందే. దీంతో దానిని స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తాజాగా జలాశయంలోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు పనిచేయడం లేదని తేలింది. దీంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్యామ్ భద్రతపై సర్వత్రా ఆందోళన నెలకొన్నది. గతేడాది ఆగస్టు 10న వచ్చిన వరదలకు డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో కన్నయ్యనాయుడు సలహాతో స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్తగేటు తయారు చేసినప్పటికీ ఈ ఏడాది ముందస్తు వరదలతో ఆ గేటును అమర్చలేకపోయారు. కాగా, జలాశయానికి ఉన్న మొత్తం గేట్ల కాల పరిమితి దాటిపోయిందని, అన్నిటినీ మార్చాల్సిందేనని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశ యం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే మరో ఏడు గేట్లు (4, 11, 18, 20, 24, 27, 28)



ప్రమాదంలో ఉన్నాయని అధికారులు గుర్తించారు. దీంతో ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజినీర్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 4వ గేటునూ ఓ అడుగుదాకా ఎత్తవచ్చు, తరువాత అదీ మొరాయించే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు.



# విజయ్ దేవరకొండతో రొమాంటిక్ పిక్

# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది ..

**నటి మృణాల్ ఠాకూర్**

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ గతంలో ఒక ఇంటర్వ్యూలో నటి బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై మృణాల్ తాజాగా స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా క్షమాపణలు తెలిపారు. వైరల్ అవుతున్న వీడియోలో, మృణాల్ తాను బిపాసా కంటే అందంగా ఉంటానని, ఆమె "కండలు తిరిగిన పురుషుడిలా" కనిపిస్తారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు నెటిజన్లు, బాలీవుడ్ ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను బాడీ షేమింగ్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో స్పందించిన మృణాల్, "అది నేను 19 ఏళ్ల వయసులో సరదాగా మాట్లాడిన వీడియో. ఆ సమయంలో నా మాటల వల్ల ఎవరికైనా నష్టం జరుగుతుందన్న భావన నాకుండేది కాదు. నేను ఎవరినీ అవమానించాలనే ఉద్దేశంతో మాట్లాడలేదు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా విచారిస్తున్నాను. శరీర సౌందర్యం అంటే ఏమిటో ఇప్పుడు నాకు బాగా అర్థమవుతోంది," అంటూ భావోద్వేగపూరితంగా పేర్కొన్నారు. ఇక బిపాసా బసు కూడా ఈ వివాదంపై పరోక్షంగా స్పందిస్తూ, "మహిళలంతా శారీరకంగా బలంగా ఉండాలి. మగాళ్లా కనిపించకూడదనే పాత ఆలోచనల నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మధ్య ఉన్న బంధం గురించి చాలా కాలంగా పుకార్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జంట ఎప్పుడూ తమ వ్యక్తిగత జీవితంపై స్పష్టత ఇవ్వకుండా, నచ్చినట్లు తిరుగుతూ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఆగస్టు 15న రష్మిక షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ మాత్రం వీరి మధ్య ఉన్న కెమిస్ట్రీని తారా స్థాయికి తీసుకెళ్లింది. రష్మిక తన సోషల్ మీడియా ఖాతాలో విజయ్ దేవరకొండతో కలిసి దిగిన పలు ఫొటోలు షేర్ చేసింది. వీటిలో ఓ ఫోటో మాత్రం రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ పిక్ సడెన్‌గా చూసిన వారంతా వీళ్లిద్దరూ తమ రిలేషన్‌షిప్‌ను ప్రకటించేశారా? అనే సందేహంలో పడ్డారు. అయితే వాస్తవం ఏంటంటే, ఈ పిక్స్ 2018లో విడుదలైన 'గీత గోవిందం' సినిమా షూటింగ్ టైమ్‌లో తీసిన ఫొటోలే. ఈ మూవీకి ఏడేళ్లు పూర్తైన సందర్భంలో రష్మిక ఈ మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది. ఆమె తన పోస్ట్‌లో "ఈ ఫొటోలు నా దగ్గర ఇప్పటికీ ఉన్నాయన్న విషయాన్ని నమ్మలేకపోతున్నాను. 'గీత గోవిందం' నా జీవితంలో చాలా ప్రత్యేకమైన సినిమా. 7 సంవత్సరాలు ఎలా గడిచాయో అర్థం కావట్లేదు," అంటూ భావోద్వేగంతో రాసింది. ఈ ఫొటోలు చూస్తూ నెటిజన్లు మాత్రం మరో కోణంలో కామెంట్లు పెడుతున్నారు. "విజయ్-రష్మిక లవ్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది", "మీ పెళ్లి కోసం ఎదురు చూస్తున్నాం", "ఫస్ట్ ఫోటో చూసే షాక్ అయ్యా" వంటి కామెంట్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. మరోవైపు 'గీత గోవిందం' అభిమానులు మాత్రం ఈ జంటను మళ్లీ స్క్రీన్‌పై చూడాలంటూ కోరుతున్నారు. గీత గోవిందం తర్వాత డియర్ కామ్రేడ్ అనే చిత్రంలో ఈ ఇద్దరు కలిసి నటించారు. గీత గోవిందం పెద్ద హిట్ కాగా, డియర్ కామ్రేడ్ మాత్రం అంతగా అలరించలేకపోయింది.

### పెద్ద యుద్ధాలు జరుగుతాయంటూ

# ఉదయభాను కామెంట్స్



తెలుగమ్మాయి అయిన ఉదయభాను సంచలన వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే ఈ యాంకర్ ఇటీవల త్రిబాణధారి బార్బరిక్ సినిమాపై ప్రమోషన్స్ లో పాల్గొని ఇండస్ట్రీలో యాంకర్‌లకు ఎదురవుతున్న అసమానతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల "ఓ భామ అయ్యో రామ" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, ఇండస్ట్రీలో కొన్ని గ్రూపులు యాంకరింగ్‌ను సిండికేట్‌లా మార్చేశారని ఉదయభాను వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలపై నానా రకాల విమర్శలు వచ్చాయి. కొందరు ఆమెకి అవకాశాలు లేక అలా అన్నారని, మరికొందరు వార్తలలో నిలవడం కోసం అలా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. తాజాగా దానిపై క్లారిటీ ఇస్తూ.. "ఆ రోజు నేను జోక్‌గా అన్నా కూడా అది అబద్ధం కాదు. ఈ రంగంలో నాకు ఎదురైన అనుభవాలే నన్ను అలా మాట్లాడేలా చేశాయి. ఎన్నో సార్లు ఈవెంట్‌కు రెడీ అయ్యి వెళ్లాక, ఆ ఛాన్స్ వేరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చాను. కొన్ని ఛానల్స్ నన్ను అడిగి డేట్స్ తీసుకున్నారు, తర్వాత ఎలాంటి సమాచారం లేకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశారు. తనపై "హైయెస్ట్ పెయిడ్ యాంకర్" అనే ట్యాగ్ వేసినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొచ్చి చూస్తే, ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో తెలుస్తుంది. ఇది షో ఆఫ్ కాదు, నిజం. తను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉన్నానని, చిన్న ఇంటర్వ్యూలు చేస్తే తనతో పాటు ఉన్న చిన్న యాంకర్ల భవిష్యత్తును దెబ్బతీయడం అవుతుందని, అందుకే అవి ఒప్పుకునే దానిని కాదని ఉదయ భాను పేర్కొంది. ఇండస్ట్రీలో తనపై జరిగిన అన్యాయాలన్నీ త్వరలో బహిరంగంగా చెబుతాను అని ఉదయభాను వెల్లడించారు. ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద పెద్ద యుద్ధాలే జరుగుతాయి. కానీ నేను మాట్లాడేది ఎవరిని తక్కువ చేయడం కోసం కాదు. వచ్చే తరం కొద్దిపాటి అవగాహన కోసం. తన అభిప్రాయాల్లో ఉండే తాత్వికత (ఫిలాసఫీ) తన చదువుల్లో మాత్రమే కాకుండా, కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వలన ఏర్పడిందని చెప్పారు. అందుకే ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నట్లు తెలిపారు.

# ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు..

ఆలోచనలో పడిపోయిన భాగ్యశ్రీ బొర్సే! అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బొర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బొర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఆ మూవీ రిలీజైనప్పటి నుంచి ఈ బ్యూటీ యూత్ లేటెస్ట్ క్రష్ అయిపోయింది. ఇక మూవీ విడుదలై అభిమానులను నిరాశ పరిచినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ బ్యూటీ వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇక ఈ మధ్య విజయ్ దేవరకొండ సరసన, కింగ్ డమ్ మూవీలో కనిపించి మెప్పించింది. కానీ ఈ మూవీలో ఈ బ్యూటీరోల్ అంతగా లేకపోవడంతో ఈఅమ్మడుకు ఇది అంతగా కలిసిరాలేదనే చెప్పాలి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారును మాయ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు తాజాగా, చాలా డల్‌గా, ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చున్న ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఈ అమ్మడును చూసిన వారందరూ షాక్ అవుతున్నారు. దీంతో ఏంటీ బ్యూటీ చాలా డల్ అయ్యావు.. ఏం ఆలోచిస్తున్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ

17-08-2025

ఆదివారం

General News

www.thovva "e "paper

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 16:

పాలకుర్తి మండలం:-బమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జిట్టబోయిన శ్రీనివాస్ తల్లి సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ శనివారంమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెల్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి..నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారి వెంట, జిల్లా, మండల,%ు%బమ్మెర గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యూత్ %ు% సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# మదనతుర్తివద్ద ప్రధాన రహదారి మరమ్మత్తు చేపట్టాలి

## సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 16

జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ కు డివిజన్ కేంద్రమైన తొర్రూర్ కు మార్గమధ్యంలో ఉన్న మదతుర్తి గ్రామ స్టేజి వద్ద ప్రధాన రహదారి గత సంవత్సరం కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయిందని తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అవి ఎప్పటికప్పుడు గుంతలు పడుతూనే ఉన్నాయని తక్షణమే మరమ్మత్తు చేపట్టాలని సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారంరాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ తొర్రూరు మహబూబాబాద్ మధ్య ఉన్న 40 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల ప్రజలు అవసరాల నిమిత్తం పట్టణాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా అపస్మారక స్థితిలో ఉన్న రోగులు ఆసుపత్రికి వెళ్ళలేక మృతి చెందుతున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. పాలకులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఈ రోడ్డు వెంబటే వెళ్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్ మండల నాయకులు, వర్కపురం రమేష్, రామదాసు, బాలాజీ, సుధాకర్, నాగరాజు, యాకన్న, మల్సూరు రైతులు విద్యార్థులు తదితరులున్నారు.

# అభివృద్ధికి ఆనవాళ్లు ఇవేనా?

## తెగిన చెరువులు. ధ్వంసమైన రోడ్లు

### నిధులు రాక సౌకర్యాలు లేక ఆస్పత్రిలో రోగుల అగచాట్లు

### సమస్యలవలయం గా మారినా నెల్లికుదురు మండలం

### స్థానిక ఎన్నికలవేళ ఎంపీ ఎమ్మెల్యేదృష్టి పెట్టకపోతారా! సమస్యలు తీర్చకపోతరా?





తొవ్వ, నెల్లికందురు, ఆగస్టు 16,

గ్రామాలను స్వర్గసీమలుగా మారుస్తామం, సమసలు ఏవైనా సానుకూలంగా పరిష్కరిస్తామం, ఎంశికల్లో హామీల వర్షం కంరిపించి గద్దెనెక్కిన ప్రజా ప్రభంత్వం 20 నెలలు గడిచిన అభివృద్ధి నోచుకోక మండలం మసకబారిపోతుంది. వివరాల్లోకి వెళితే మండలంలో 20 23 ఎంశికలకం ముందు గత పాలకంలు మండలంలోం కాచికల్ ఎక్స్ రోడ్డు నుంచి ఎర్రబెల్లి గూడెం శివారు వరకం ఏడు కిలోమీటర్ల రోడ్డు, కంనాయకంంట రోడ్డు, మంజూరు చేసి పనులు ప్రారంభించి వదిలివేయడంతో సంవత్సరాలుగా ప్రజలు ఇక్కట్లు పడుతునశీ తీరు ప్రస్ఫుటంగా కంపిస్తుంది.





అదేవిధంగా గత ఏడాది ఆగస్టు మాసంలో కంరిసిన భారీ వర్షాలకం మండలంలోం రాజుల కొత్తపల్లి, రావిరాల, ఆలేరు పెద్ద చెరువులు తెగిపోవడంతో పాటు శ్రీరామగిరి నుంచి వెంకటాపురం వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది కాగా. ఇందులో కేవలం ఆలేరు చెరువుకే ంధులు మంజూరు చేసి చేతులు దులుపుకంనాశీరు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు పంటలు లేక అనశీం దొరకక పట్టణాలకం వలసలు వెళ_నశీ సంఘటనలు గ్రామాల్లో చోటు చేసుకంంటునాశీయి. ఇదే క్రమంలో మండలంలోం 36 గ్రామాలకం ఏకైక దిక్కంగా -నశీ ప్రాథమిక ఆరోగం కేంద్రం అభివృద్ధికి ంధులు రాక సౌకరాంల లేమితో అక్కడికి వచ్చే రోగులు నానా ఇబ్బందులు పడుతునశీ దుస్థితి నెలకొంది. మండలంలోం కొంశీ గ్రామాల్లో గ్రామపంచాయతీ భంవనాలు లేకపోవడం, కొంశీ అసంపూర్తిగా -ండడం తో పాలన కొనసాగించలేం దుస్థితిలో గ్రామాలు -నాశీయి. అదేవిధంగాకొంశీ గ్రామాల్లోం చెరువులకం ఎస్సారెస్పీ జలాలు రాక సాగునీటికి ఇబ్బంది పడుతునశీ సంఘటనలు కూడా లేకపోలేదు ఇలాంటి సమసంలతో మండలంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ స్థాంక నేతలను ంలదీస్తుంటే ఎమ్మెలేంకం చెబుతునాశీం, అధికారులకం వినశీవిస్తునాశీం మేం మాత్రం ఏం చేస్తామం చేతులెత్తేస్తునశీ తీరు చోటు చేసుకంంటుంది . ప్రస్తుతం స్థాంక ఎంశికలవేళ ఎంపీ ఎమ్మెలేంలు గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతారా సమసంలు తీర్చకపోతారా అం ప్రజలు ఆశగా ఎదురుచూస్తునాశీరు. ఏది ఏమైనా సమసంలు తీర్చి ప్రజల ఆదరాభిమానాలను పొందుతారో? లేక సంస్థ గతంలో చతికిలబడతారో వేచి చూడాల్సిందే!

# రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలి,

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి,

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి,

అధికారులు,సంబంధిత సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి,

వాతావరణ మార్పులు, వర్షాలు కురిసే సమాచారం నిత్యం ప్రజలకు చేరవేయాలి,

తొవ్వ ,ప్రతినిధి మహబూబాబాద్ , ఆగస్ట్ 17:

అధికారులు, సంబంధిత సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన :: జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో.



రానున్న రెండు రోజులు అధికారులు, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని,ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు,సంబంధిత సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాతావరణ మార్పులు, వర్షాలు కురిసే సమాచారం నిత్యం ప్రజలకు చేరవేయాలని,అధికారులు, సంబంధిత సిబ్బందితో శనివారం మధ్యాహ్నం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ లో అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, లో లెవెల్ బ్రిడ్జిలు, కాజువే వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు గమనిస్తూ ఉండాలని సూచించారు,జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉందని ఎలాంటి పరిస్థితులు అయినా ఎదుర్కోని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు,ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండల కేంద్రంలోనే ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు, వాతావరణ సూచన ల మేరకు ఈరోజు నుండి ఆగస్టు 23 వరకు వాతావరణ మార్పులు ప్రకారం చాకచక్యంగా సిబ్బంది వ్యవహరించాలని ఆదేశించారు, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు, ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్లన రైతుల పొలాలు

## సరైన డ్రైనేజీ లేక వరద నీటిలో మునిగిన పొలాలు....

## 30 మంది రైతుల గోస 50 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం....



**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 16:**
కేసముద్రం మండల కేంద్రంలో మహమూద్ పట్నం శివార్ లో జాతీయ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగాజరుగుతున్నతరుణంలో,స్థానికరైతులుల
తీవ్ర ఇబ్బందులనుఎదుర్కొంటున్నారు.హైవేకోసంచెరువులు,వాగులు, నీటి కాల్వలు మూసివేయబడడం,తగిన డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడం వల్ల భారీ వర్షాలు పడిన ప్రతిసారీ పంట పొలాలు మునిగి పోతున్నాయి. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారంవిపంట నష్టాలు దాదాపు 50 ఎకరాల్లోని వారి పంటలు నీటిలో మునిగిపోయి నష్టపోతున్నామని ఆర్థిక భారాలు: అప్పులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు భారీగా నష్టపోయి జీవనోపాధి సంక్షోభంలో ఉన్నాం.నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారుల స్పందన లేకపోవడం. రైతుల పొలాల సమస్యపై పలుమార్లు అధికారులను సంప్రదించినా, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూపలేదని రైతులు వాపోతున్నారు.నీట మునిగిన వరి పంట పొలాల రైతులు పెరుమాండ్ల అనంతరావు, రాజారామ్,ఎలిజాల యాకయ్య, గుగులోత్ రాము, మూడవత్ రెడ్యా,మల్యాల రాములు, కాసోజు యాకంతా చారి, గుండ్రేడ్డి రామ్ రెడ్డి, భూక్య లచ్చిరాం, దస్సింగ్, నునవత్ నర్సింహా, నునవత్ భావ్ సింగ్, గాదె జగదీష్ రెడ్డి, పిట్టల దశర్థ, పిట్టల ఉపేందర్, పేరుమండ్ల వెంకటమల్లు, మెద్ద వెంకన్న,సిలువేరు సుదర్శన్, నునవత్ భాస్కర్, నునవత్ బాలు తో 30 మంది రైతుల పొలాలు మునిగాయయని తమ ఆవేదనను వెలిబుచ్చారు.ఒక్కొక్క రైతుకు సుమారు లక్ష రూపాయల నష్టం.. 50 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హైవే నిర్మాణంలో సరైన డ్రైనేజీ మార్గాలను ఏర్పాటు చేయాలని, పంట నష్టాలకు తక్షణ పరిహారం చెల్లించాలని. ప్రస్తుతం నీట మునిగిన పొలాల నీరు బయటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని,రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, హైవే అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు. కానీ, మా పంటలు మాకు జీవనాధారం.... రక్షించాలి. మాకు నష్టం జరిగితే పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ సమస్య తక్షణమే పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రజాసేవలో పోలీస్

## రోడ్డు మీద కూర్చొని భోజనం చేసిన ఎస్ఐ రవికుమార్



కొత్తగూడ ఆగస్టు 16 తొవ్వ:
బంగాళాఖాతం లోని అల్పపీడనంతో విపరీతన కూర్చున్న వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని గంగారం మండల ప్రజలకు చెట్లు విరిగి అడ్డం పడడం, పెద్ద మొత్తంలో గుంతలు పడి రాకపోకలకు అంతరాయం ఏర్పాటు జరిగింది. వెంటనే సమాచారం తెలుసుకొని స్థానిక ఎస్సై రవికుమార్ దగ్గరుండి ప్రజల సౌకర్యార్థం విధి నిర్వహణలో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ గుంతలు సరిచేసి ప్రజల శ్రేయస్ కోసం తమతో పని చేసిన మిత్రులతో రోడ్డుపై భోజనం చేయడం జరిగింది.తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్న గంగారం ఎస్సై రవికుమార్

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

## వాగు దాటే ప్రయత్నం చేయొద్దు ఎస్ఐ రాజ్ కుమార్



కొత్తగూడ ఆగస్టు 16 తొవ్వ: మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రానికి సమీపంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని చేపల వేటకు ఎవరు వెళ్లొద్దని హెచ్చరించారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు వాహనదారులు ఎవరూ వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని అన్నారు.వాగుల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై రాజ్ కుమార్ కోరారు.

## ఏజెన్సీ వరద ప్రభావిత ప్రాంతాల్లో అదనపు కలెక్టర్

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి:అదనపు కలెక్టర్ అనిల్ కుమార్.

కొత్తగూడ ఆగస్టు 16 తొవ్వ:బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విపరీతమైన వర్షం కురుస్తుండడంతో జిల్లాలోని కొత్తగూడ మండలంలోని వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.మరో రెండురోజులు వర్షాలున్నాయనే వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది.జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) అనిల్ కుమార్ మండల కేంద్రంలో ఉన్న బుర్కపల్లి వాగు,గుంజేడు వాగు,రేన్య తండా స్థానిక తహసిల్దార్ కే రాజుతో కలిసి వాగుల వద్ద వరద ఉధృతిని పరిశీలించారు.వరద ప్రవాహం ఉద్ధృతిగా ఉన్నందున వాగుల్లోకి చేపల వేట,ప్రమాదభరితంగా ఉన్న ప్రాంతాల్లో రాకపోకలను నిలుపుదల చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్ పాతబస్తీలో రౌడీ షీటర్‌పై కత్తితో దాడి.



తొవ్వ : 16 ఆగష్టు,ఎల్బీనగర్ ప్రతినిధి:
వివరాల్లోకి వెళితే రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబీర్‌పురా దర్వాజా వద్ద ఖిజార్ యాకుబీ అనే రౌడీ షీటర్‌పై కత్తితో దాడి చేసిన గుర్తుతెలియని వ్యక్తి.గాయపడిన ఖిజార్ యాకుబీని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన స్థానికులు.దాడి వెనుక పాత కక్షలా? లేక గ్యాంగ్ వార్ కోణమా? అనే విషయంపై సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య,ఉద్యోగ భద్రత కల్పించాలి

## కార్మికుల సంరక్షణ సిఐటియు లక్ష్యం

## సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం.



తొవ్వ ప్రతినిధి,యాదాద్రి జిల్లా :రామన్నపేట: :ఆగస్టు 16:
కార్మికుల శ్రేయస్సు లక్ష్యంగా సిఐటియు పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి చొరవతో ప్రభుత్వం ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డులను శనివారం ఆయన రామన్నపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డు జారీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని కాకుండా రంగాల వారీగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఉండి చనిపోయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ కల్పించాలి. వయోభారంతో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి వారసులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో పేర్లు లేని కార్మికులకు గత 8 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీలో పని చేసే ప్రతి ఒక్క కార్మికునికి పేర్లు ఆన్లైన్లో చేయాలని ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని, హెల్త్ కార్డును జారీ చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26 వేల వేతనం ఇవ్వాలని 51వ జీవో రద్దు చేయాలలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, మండల మహిళా కోకన్వీనర్ మంచాల రేణుక, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బూడిద ముత్తయ్య,కాడ యాదవగోగు మహేష్, ఉప్పునూతల నర్సింహా, చిత్రకంటి శోభ, కొండగడప నవీన్, శ్యామ్, తుర్కపల్లి రాములు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్ బిక్షం మృతి చాలా బాధాకరం

## సిపిఎం మండల కార్యదర్శి ఇసుంపల్లి సైదులు



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 16**
నెల్లికుదురు మేజర్ పంచాయతీలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హెచ్ బిక్షం మృతి చాలా బాధాకరమని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు విచారం వ్యక్తం చేశారు.మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్ బిక్షం శనివారం మృతి చెందగా మృతదేహన్ని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం, సిపిఎ ం నేతలతో కలిసి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ బిక్షం నెల్లికుదురు గ్రామ పంచాయతీలో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారని. ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు అదేవిధంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాల్లో మనోధైర్యం నింపాలన్నారు నివాళులర్పించి వారిలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య, శ్రీనివాస్, రామ్ కోటి, సుబాహన్, గుగులోతు వెంకన్న, చంద్రారెడ్డి చాంద్ పాషా, వెంకన్న ,రాము తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీస్టోన్స్‌తో బాధపడుతున్నారా..!

కిడ్నీ స్టోన్స్ సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఇది సర్వసాధారణం ముఖ్యంగా ఈ సమస్య ఎక్కువగా పురుషులలో ఉంటుంది. అయితే ఇలా కిడ్నీల్లో రాళ్లు రావడానికి ముఖ్య కారణం ఎక్కువగా వాటర్ తీసుకోకపోవడం, మంచి ఆహారం తీసుకోకపోవడం అందువలన వైద్యులు మంచి పోషక విలువలు ఉన్న ఫుడ్ తీసుకోవాలని చెబుతుంటారు. అంతే కాకుండా కుంటుంబం చరిత్ర వలన కూడా వస్తాయి. అలాగే ఉప్పు అధికంగా తీసుకోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది. ఇక మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే కనిపించే ప్రారంభ లక్షణాలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. కిడ్నీల్లో రాళ్లు ఉంటే పొట్ట దిగువన లేదా ఎవగువ భాగంలో శరీరంలో వెనుక భాగంలో విపరీతమైన నొప్పివస్తుంది. మూత్ర విసర్జన చేసే సమయంలో కూడా నొప్పి, ఇబ్బందిగా అనిపించడం జరుగుతుందంట. అంతే కాకుండా మూత్రం రంగు మారడం, వాంతులు, వికారం, చలి జ్వరం లాంటి లక్షణాలు ఏవి కనిపించినా అవి కిడ్నీస్టోన్స్ ప్రారంభ లక్షణాలే అంటున్నారు వైద్యులు. ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లేట్ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.

www.thovva "e "paper

TGTEL/25/A0977 తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.



**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 16:** కృష్ణాష్టమి వేడుకలను మండలంలోని నారాయణపురం గ్రామంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు తాడూరి సహస్ర ,శ్రీవిద్య చూపులను ఆకట్టుకున్నారు . పిల్లన గ్రోవితో చిన్నారులు ఆటపాటలు అందరినీ అలరించాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో గ్రామస్తులకు కనిపించడంతో మురిసిపోతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మండల రైతులకు యూరియా కష్టాలు.

## గ్రోమోర్ షాపు తెరవక ముందే క్యూలైన్లో రైతుల చెప్పులు.




బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 16.

బయ్యారం మండలంలో వర్షాల ఆధారంగా పోడు సాగు భూములలో ఏజెన్సీ రైతులు సుమారుగా 10 నుంచి 15 వేల ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు.దీనికి రైతులు పంటకు యూరియా కోసం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల షాపు నందు షాపు తెరవకముందే ఉదయం నుండి రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచి యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో పడిగాపులు కాస్తున్నారు.దీనిపై ఏవో రాంజీ వివరణ కోరగా కొంతమంది రైతులు,దళారి వ్యాపారులు తమకు కావలసిన యూరియా కంటే ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేస్తున్నారని,అలా నిల్వ చేసిన యూరియా దళారులు ఎక్కువ రేట్లకు అమ్ముతుండటం వలన యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుందని,యూరియా దొరకదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియా కావలసినప్పుడు తీసుకుంటే ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు.ఈ సందర్బంగా రైతులు నానో యూరియాను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడకంపై దృష్టి సారించాలన్నారు.

# నెల్లికుదురులో 20న మాల ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

## ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించిన మాల మహానాడు నేతలు



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 16** మండల కేంద్రమైన నెల్లికుదురులో ఈనెల20న మాల కులస్తుల ఆరాధ్య దైవమైన మాల ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, నూతనంగా నిర్మించిన గుడి ప్రారంభం ఉన్నందున గ్రామ మాల సంఘం, జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో ఉన్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు లను క్యాంపు కార్యాలయాల్లో నేతలు అశోద భాస్కర్, మయ్య వెంకన్న, ఉప్పలయ్య, దర్గయ్య, ఉపేందర్ లు కలిసి వారికి ఆహ్వాన పత్రికలు అందించి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులమవుతామన్నారని వారు తెలిపారు



# ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలపదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం.

## సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి.



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఆగస్టు 16.

రాష్ట్రంలో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బయ్యారం సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతు పీఏసీఎస్ పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎకం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు మరి కొంత కాలం సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు

# మార్కెట్ సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం రు.26 వేలు ఇవ్వాలి

- మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య

- ఆకుల రాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు




**లలలతొవ్వ , మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 16:**

శనివారం మహబూబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గంగరబోయిన వెంకటనారాయణ అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గాడ్స్ ( సిఐటియు) అనుబంధం జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి తుమ్మల సాంబయ్య ,ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ... గత 30 ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలతో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెట్లో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు అమలు చేయకుండా పాలకులు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కార్మికులకు నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా సెక్యూరిటీ గార్డ్స్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ గార్డ్స్ ను స్కిల్ ఉద్యోగులుగా గుర్తించాలని, పేరుకే సెక్యూరిటీ గార్డ్స్, విధులు కానీ వారితో వేలం పాటలు క్లర్కు పనులు చెక్పోస్టులో వాహనాలను తనిఖీలు చేయించడంలో ఉపయోగించుకుంటూ ఆన్లైన్ ద్వారా రసీదులు జారీ చేయించడం మార్కెట్ ఫీజులు వసూలు చేయడంతో అన్ని పనులు చేయించుకుంటూ కనీస వేతనాలు అమలు చేయకపోవడం చాలా బాధాకరమని సెక్యూరిటీ గార్డ్స్ కు థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా కాకుండా మార్కెట్ కమిటీల ద్వారానే వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సెక్యూరిటీ గార్డ్స్ కు భీమ సౌకర్యం, ఈపీఎఫ్, ఈఎస్ఐ పగడ్బందీగా అమలు చేయాలని 61 ఏళ్లు దాటిన సెక్యూరిటీ గార్డులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన సెక్యూరిటీ గార్డ్స్ కు మట్టి ఖర్చుల కింద 25 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం అయినది. అధ్యక్షులుగా గంగారబోయిన వెంకట్ నారాయణ, కార్యదర్శి గొట్టుమంచి బిక్షపతి, కోశాధికారిగా రావుల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా వేర ముత్తయ్య ,ముల్క సారయ్య ,సహాయ కార్యదర్శిగా సరోజలను కమిటీ సభ్యులుగా ఆంజనేయులు సురేష్ ఎండి హుస్సేన్ జి రమేష్ జి కిషన్ ను ఎన్నుకోవడం అయినది. ఈ సమావేశంలో వివిధ మండలాల సిఐటియు మండల కార్యదర్శిలు కుమ్మరి కుంట్ల నాగన్న జల్లే జయరాజు, పెదగోని రాము జనార్ధన్ రాములు మంగు యాకయ్య లక్ష్మి సంధ్య సోమ్లి సోమని యాకన్న ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న మేడ్చల్ లో జరిగే సిపిఐ పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి.

**బయ్యారం, ప్రభాత వార్త, ఆగస్టు 16.**



ఈ నెల 20,21,22న మేడ్చల్ లో జరగనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్లను శనివారం సిపిఐ బయ్యారం మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారన్నారు.రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా పోరాడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు.తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేయడానికి ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేస్తామన్నారు. రాష్ట్రంలో రానున్న మున్సిపాలిటీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలవడానికి కార్యకర్తలని సన్నద్ధం చేస్తారన్నారు.రాష్ట్ర మహాసభల్లో దేశంలో బిజెపి మోడీ అరాచకాలను ఎలా తిప్పి కోట్టాలో కార్యకర్తల్ని సన్నద్ధం చేస్తారన్నారు,తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు.ఈ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్,నాదెండ్ల పద్మ,కలింగ రెడ్డి,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణం

**తొవ్వ, ప్రతినిధి,ఇబ్రహీంపట్నం ఆగస్టు 16:**



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు పంబాల శివకుమార్ నూకం మల్లేష్ బైకని ఐలయ్య నూకం జంగయ్య నూకం రాయుడు చీమర్ల గణేష్ నూకం యాదయ్య ఆవశ్రీశైలంనూకం రాజు ఆవ విగ్నేష్ తలారి నాగరాజు నూకం రమేష్ తలారి శంకరయ్య నూకం భాస్కర్ చీమర్ల లింగం చీమర్ల శ్రామిక్ బోయిని పవన్ వెంకట్ రెడ్డి బోయిని ప్రశాంత్ నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు,

**గ్రామ గ్రామాన ఉట్లను కొట్టిన గ్రామ ప్రజలు,**
**ప్రతి గ్రామాన యాదవులు కృష్ణుడు ఆలయం నిర్మించాలి,**
**యాదవుల సంఘం కమిటీ మెంబర్ సోమనబోయిన లక్ష్మణ్,**

తొవ్వ , కురవి ప్రతినిధి, ఆగస్ట్ 16:



కృష్ణాష్టమి రోజున ఉయ్యాలలో కృష్ణుడు ప్రతిమను ఉంచి కన్నుల పండుగ జన్మదిన వేడుకలను నిర్వహిస్తారని యాదవుల సంఘం కమిటీ మెంబర్ సోమనబోయిన లక్ష్మణ్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయ్యగారి పల్లి గ్రామంలో సోమన పోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణుడు జన్మదిన వేడుకల రోజు చిన్నపిల్లలను అందంగా కృష్ణుడు వేషధారణలో అలంకరించి, కృష్ణుడుని ఉయ్యాలలో ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారు. కృష్ణ జన్మాష్టమి హిందూ ఇతిహాసాలతో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారంలో కృష్ణుడు జన్మదినం కృష్ణ జన్మాష్టమి, కృష్ణాష్టమి గోకులా అష్టమి, అష్టమి రోహిణ, అని కూడా కొలుస్తూ పిలుస్తారు. రకరకాలుగా కృష్ణుడి జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తారు. అనంతరం గ్రామ నడిబొడ్డున ఉట్లు కొట్టుట కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అని తెలిపారు. 20 ఫీట్ల ఎత్తున గుండ్రటి మొద్దు కు మడ్డి ఆముదం, గ్రీజు, పోసి స్తంభానికి పైన 100 రూపాయలు 500 రూపాయల నోట్లు కట్టి పిండి వంటలు కూడా పైన కట్టెకు కట్టి అవి తెంపుకొని వచ్చిన వాళ్లు శ్రీకృష్ణుడు అనుగ్రహిస్తాడాన్ని యాదవుల నమ్మకం అని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో ప్రముఖ లాయర్ కందుల దర్గయ్య. చిన్న జలక ఐలయ్య. గజ్జి చంద్రయ్య. కడారు రవి. జక్కుల మల్లేశం. కడారి వీరన్న. జక్కుల నాగన్న. బొల్లు సాయి. బొల్లు శ్రీను. భూపతి మంగలాల్. చీపతి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ఏదయ్యా!

## ఇంకెన్నాళ్లీ కష్టాలు..

**యూరియా కోసం తిప్పలు..**
**రోజుల తరబడి ఎదురుచూపులు..**
**క్యూ లైన్ లో చెప్పులు పెట్టినం...**




తొవ్వ, కేసముద్రం, ఆగస్టు 16:

యూరియా ఏదయ్యా..! అంటూ రైతులు కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ధన్నసరిలో శనివారం యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. కాగా క్యూ లైన్ లో నిలబడే ఓపిక లేక రైతులు చెప్పులను క్యూ లైన్ లో పెట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించే పంటకు సరైన సమయానికి యూరియా కరువు ఏర్పడుతుందని ఇంకెన్నాళ్లీ కష్టాలు.. యూరియా బస్తాల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నా రాత్రి, పగలు అనే తేడా లేకుండా వ్యవసాయ కేంద్రాల దగ్గర పడిగాపులు కాస్తున్న, ఆగ్రో సేవా కేంద్రాలు, ఎరువుల షాపులలో ఎక్కడ చూసినా యూరియా కనుమరుగైపోయింది. దాదాపు 2 నెలలు గా ఎరువులు దొరకక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకుండా యూరియా కొరత లేదంటూ ప్రభుత్వం ప్రచారం చేస్తుందని మరి ఎందుకు మాకు యూరియా అందడం లేదని న్యాయబద్ధంగా ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా పంపిణీ చేస్తున్నారా.. ! పండించే రైతుకు ఎందుకు యూరియా అందడం లేదని యూరియా ఏదయ్యా అంటూ..ఆరోపించారు. విషయాన్ని తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి సొసైటీ వద్దకు చేరుకున్నారు. ఈ మేరకు ఆయన రైతులకు సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

**వర్షం కారణంగా యూరియా బస్తాలు రాలేదు..**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల యూరియా రావడానికి ఆలస్యం అయ్యింది నేడో రేపో సొసైటీలకు ,ఆగ్రోస్ కేంద్రాలకు యూరియా బస్తాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు

# ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల. రమేష్ గౌడ్.**

తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు,16:





తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్, ఎంపి. వద్దిరాజు రవిచందర్, మాజీ ఎంపి. మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై సాగర్ పార్క్ వద్ద స్థల పరిశీలన చేసి, విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వం రూ.3కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతుంది, ఇప్పటివరకు అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. గత సంవత్సరమే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు, ఇప్పటివరకు చేయలేదని ఆయన ఆరోపించారు.కనీసం ఈ ఆగస్ట్ 31వ తేదీ లోపు ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా, భూమి పూజ చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లకే కాదు బహుజనులకు రాజన్నారు.క్షత్రియులే రాజులు కావాలన్నా ఆచారం ఉన్నప్పుడు, ఒక సామాన్యుడు కూడా రాజు కావచ్చు అని 33 కోటలను జయించి నిరూపించిన వీరుడు పాపన్న గౌడ్ పేర్కొన్నారు.ఆసియా ఖండంలోనే మొట్టమొదటి రాజు పాపన్న గౌడ్ చరిత్ర ను, అందరికీ తెలుపవలసిన అవసరం ఉందన్నారు ఇంత గొప్ప వీరుని చరిత్రను అందరికీ తెలపవలసిన ఆవశ్యకత ఉంది. జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోవిగ్రహం కమిటీ అధ్యక్షులు జెరిపోతుల వెంకట్ గౌడ్, బిక్కి వెంకట్ గౌడ్, ముత్యం వెంకట్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, కార్యదర్శి భద్రసేన గౌడ్, ముంజాల సంజీవ్ గౌడ్, వివిధ గౌడ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సురేష్ గౌడ్, నవీన్ గౌడ్, నీలం గౌడ్, భాస్కర్ గౌడ్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ మరియు తదితరులు ఉన్నారు

# సర్దార్ పాపన్న మన చరిత్రకు సాక్ష్యం....

## ఘనంగా గౌడ్ సాబ్ విగ్రహ ఆవిష్కరణ...

ముఖ్య అతిధులుగా ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ గౌడ సంఘం నాయకులు.





తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 16:

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం రాయి కాదు, బహుజనుల చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోందని సంఘ నాయకులు వ్యక్తం చేయడం విశేషం.శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కురవి గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా,మురళి నాయక్ మాట్లాడుతూ... వరంగల్ ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న ఒక ప్రజానాయకుడు, తెలంగాణ వీరుడు అని కొనియాడారు. 17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. అతని జీవితం ధైర్యం, సాహసం, ప్రజాసేవకు నిదర్శనం. పాపన్న మొఘలుల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తి, ఒక బలమైన రాయల రాజ్యం స్థాపించారు. అతను మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న మొదటి స్వతంత్ర భారతీయ నాయకుడిగా చరిత్రలో నిలిచారు. మొఘలుల నియమాలను ధిక్కరించి స్వతంత్ర పాలనకు నాంది పలికినారు. ఆయన పేదవారికం, వెనుకబడిన



తరగతులకు రక్షణ కలిగించడమే ద్యేయంగా పోరాటం చేశారు. వారి అభివృద్ధికి కూడా కృషి చేశారు. ప్రజలలో ధైర్యం నూరిపోసి, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టేందుకు శ్రమించారు. అతని సేవలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణం. దొరలకు తలొగ్గని వీరుడు, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. పాపన్న కేవలం ఒక వ్యక్తి కాదు. ఆయన విప్లవానికి ప్రతీక. దమనానికి వ్యతిరేకంగా గళమెత్తిన సింహస్వరం. చిన్న చిన్న రైతులు, కూలీలు, గిరిజనులు, బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధైర్యవంతుడు. రాజుల ఆడంబరానికి, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల కోసం స్వరాజ్యాన్ని సృష్టించాలని కలగన్న మొదటి నాయకులలో ఒకరు.ఆయన పోరాటం మనకు చెబుతోంది అధికారం ఎప్పటికీ ప్రజలకే చెందాలి. దోపిడీ, అన్యాయం ఎక్కడ ఉన్నా దానికి ఎదురు నిలబడాలి. అనే చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న. ఈ విగ్రహం కేవలం రాయి కాదు. మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ అని వ్యాఖ్యానించారు.ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నా జన్మ ధన్యం.గౌడ కులస్థుల పోరాట పటిమను చూపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మన నియోజకవర్గ గౌడ కులస్థులు అందరూ ఏకమై నేడు ఈ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఎంతో కృషి చేశారని అబినందలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణాన్ని తాటి మట్టలతో అలంకరణ శోభాయమానంగా ఉంది. వీధుల్లో వాహనాల ర్యాలీ, పాదయాత్ర ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రాంమోహన్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి, సీపీఐ శ్రేణులు, కమిటీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జర్రిపోతుల వెంకన్న, ముత్యం వెంకన్న, సిహెచ్ శ్రీనివాస్, కమలాకర్, తండ సందీప్, బిక్కి వేంకటేశ్వర్లు, నక్క నాగార్జున, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణునిఆశీస్సులతో

# ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..

## అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

## యాదవ సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు...



తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 16:

శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పండ్లు, అటుకులు,బెల్లం కలిపిన వెన్న, పెరుగు ,మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట,జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ఒక గొప్ప అవతార పురుషుడు అని, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని అన్నారు.ఈ కార్యక్రమం లో సారగొల్ల సంగె రాజ్ కుమార్, అల్లం నాగేశ్వర్ రావు,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,నర్సింగం వెంకటేశ్వర్లు,అల్లం శ్రీకాంత్, అల్లం నిరంజన్, అల్లం చంద్రకాంత్,తోడేటి వెంకన్న, నాగనబోయిన కొమురయ్య,శ్రీనివాస్, అల్లం గణేష్, ఐరోండ్ల మధు, గణేష్, అరుణ్ కుమార్,ఒడియాల హరి ,బండి సంతోష్, తోడేటి నరేష్,వెలుగు కార్తీక్ నర్సింగం విష్ణువర్ధన్,బోడ నిఖిల్, నూకల వినయ్, హరి, కన్నెబోయిన వెంకన్న, శివకుమార్,ప్రణయ్ కుమార్ ,దూదిమెట్ల రోహిత్, నాలి లింగన్న, సిద్దు, ధనుష్, కొమ్ము రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారి పల్లి పెద్ద చెరువును పరిశీలించిన ఎంపీడీవో,

**గత సెప్టెంబర్ కురిసిన వర్షాలకు చెరువు కట్ట తెగింది,**

**వరద ప్రభావాన్ని బట్టి చెరువు కట్టల పరిశీలన,**

**మండల డెవలప్మెంట్ అధికారి కే వీరబాబు**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 16,

గత సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలకు అయ్యగారి పల్లి పెద్ద చెరువు తెగిపోయిన సంగతి ప్రజలకు తెలిసిందే అని మండల డెవలప్మెంట్ అధికారి కె వీరబాబు తెలిపారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి, మోదుగుల గూడెం, నల్లెల, గ్రామాల చెరువులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన భారీ వర్షాల కారణంగా చెరువులు తెగిపోయి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు నేడు వచ్చే వర్షాలకు వరదలు కూడా బాగా రావడంతో చెరువులు పరిస్థితిని పరిశీలించేందుకు వచ్చామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా చెరువుకు వచ్చే వరదనుబట్టి అధికారులకు తెలియజేయాలని కోరారు. చెరువులను ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించాల్సింది కానీ అసలు చెరువుల వైపు రావటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు కట్టలు తెగే ప్రమాదం ఉంటే అలుగులు వద్ద రాళ్ళను తీయాల్సిన పరిస్థితి ఉండాలని ప్రజలు ఎంపీడీవోను కోరారు. చెరువు కట్టల ప్రమాదకరంగా ఉంటే వెంటనే మాకు తెలపాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి రాము. ఫీల్డ్ అసిస్టెంట్ హైమ. కారోబార్ శరత్. తదితరులు ఉన్నారు,

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

**దుగ్గొండి సీఐ సాయి రమణ,ఖానాపూర్ ఎస్సై సిహెచ్ రఘుపతి...,...**





ఖానాపురం మండలంలో గత రాత్రి కురిసిన భారీవర్షానికి పలు రహదారులలో ఉన్న వాగులుపొంగిపొర్లుతున్నాయని, చేపల వేటకు ఎవరు వెళ్లవద్దని,చేపల వేట మీ కుటుంబానికి శాపంగా మారవద్దు.వాగులుదాటడానికి ఎవరు ప్రయత్నించవద్దని ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. పాఖాల వాగు అశోక్ నగర్–కొత్తగూడెం రహదారి లోలెవెల్ క్యాజ్ వే,వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రయాణికులు,రైతులు ,వాగునుదాటేప్రయత్నం చేయవద్దని, సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.

## విధ్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట





తొవ్వ, నర్సింహులపేట. ఆగష్టు. 16

ఈరోజు నరసింహుల పేట మండల విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు పొలం బాట కార్యక్రమం "పెద్ద నాగారం" గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఈరోజు ఓవర్ లోడ్ 15% టాన్స్ఫార్మర్ నుండి 25నూతన ట్రాన్స్ఫార్మర్ మొదలు పెట్టడం జరిగింది ఇందులో భాగంగా నరసింహులపేట ఏ ఈ పాండు మాట్లాడుతూ గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని, విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని పెద్ద నాగారం విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో ఏ ఈ పాండు, లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో కానిస్టేబుల్ హరిప్రసాద్ మృతి





తొవ్వ, నర్సింహులపేట. ఆగష్టు. 16

మహబూబాబాద్ జిల్లా:నిన్నటి రోజు రాత్రి . నర్సింహాల పేట కానిస్టేబుల్ ప్రస్తుతం అటాచ్ టు తొర్రూర్ సర్కిల్ ఆఫీసులో లో కానిస్టేబుల్ బాగా పనిచేయుచున్న హరిప్రసాద్ %్యా.జ%.3559 గత రాత్రి మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో గూడ్స్ రైలు కింద నుంచి దాటుచుండగా అదే సమయంలో గూడ్స్ రైలు కదలడంతో ప్రమాదవశాత్తు చనిపోయినాడు. ఎలాంటి ఐడెంటిఫికేషన్ కార్డు జేబులో లేనందున జిఆర్పి పోలీసు వారు ఏరియా హాస్పిటల్ మార్చిరిలో పెట్టినారు ఈరోజు ఉదయం 11.00 గంటలకు ఏరియా హాస్పిటల్ లో పనిచేయుచున్న దేవేందర్ అనే సెక్యూరిటీ గార్డు గుర్తుపట్టి గూడూరు ఏఎస్ఐ బిచ్చా నాయక్ కి ఇట్టి ఫోటోలను పంపగా... మృతుని ఫోటోలను చూసి నరసింహులపేట కానిస్టేబుల్ హరి ప్రసాద్ గా గుర్తించినారు. ఇతని స్వగ్రామం నెక్కొండ మండలం అని తెలిసినది. పూర్తి సమాచారం తెలియాల్సి వున్నది.

రంజిత్ సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రజల అడుగు బీజేపీ వైపు

**రాణా ప్రతాప్ రెడ్డి ......**



తొవ్వ, ప్రతినిధి, చెన్నరావుపేట, ఆగస్ట్,16:

చెన్నారావుపేట మండలం పత్తి నాయక్ తండా గ్రామా 210వ బూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ రవీందర్,బానోత్ గద్దర్(కిషన్),బానోత్ తిరుపతి,బానోత్ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన బానోత్ వినోద్,ధారావత్ గణేష్,బానోత్ వినోద్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరార.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ , కీసరి సాంబరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి , భుక్య లచ్చ నాయక్ సదర్ లాల్ ,కాటి హరీష్,పడిదం హరి కృష్ణ, బానోతు నరేష్, మురహరి

## బిజెపి నలగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక– బచ్చనబోయిన దేవేందర్ యాదవ్

తొవ్వ. ఆగస్టు 16,,సంస్థ నారాయణపూర్ :

సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ,భారతీయ జనతా పార్టీ (BJP) నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రెండోసారి నియమితులయ్యారు.ఈ సందర్భంగా వావిళ్లపల్లి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ..“మన ఊరి నుండి జిల్లా స్థాయిలో మరోసారి కీలక పదవి రావడం మన ఊరి ప్రజలందరికి గర్వకారణం. దేవేందర్ యాదవ్ ఇలాగే అంచెలంచెలుగా ఎదిగి,త్వరలోనే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” ఈ కార్యక్రమంలో వంగూరి యాదయ్య యాదవ్ బచ్చనబోయిన యాదయ్య యాదవ్ బిజెపి కార్యకర్తలు మరియు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి సందర్శించిన

**సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఐఆర్ఎస్.**

తొవ్వ, గార్ల ఆగస్టు 16బీ

గార్ల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ కి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ గార్ల ప్రజల యొక్క వైద్య అవసరాల దృష్టిలో ఉంచుకొని గార్ల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి కొరతగా ఉన్నటువంటి ఆక్సిజన్ ప్లాంట్, ఎలక్ట్రిక్ జనరేటర్, ఎక్రే, యూ ఏస్ జి స్కానింగ్ మిషన్లు ఏర్పాటుకు కృషి చేయాలని, శవ పరీక్ష గదులతో పాటుగా కొన్ని మరమ్మతులకు కూడా సహకరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన బలరాం అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రపంచంలో అతి గొప్ప సేవ వైద్యం మాత్రమే, ప్రత్యక్షంగా కనిపించే దేవతలు వైద్యులు అని వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ, గార్ల వంటి ఏజెన్సీ ప్రాంతంలో ఇంత చక్కటి ఇన్ఫ్రాక్టర్ ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎట్టి పరిస్థితిలో గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రభుత్వ వైద్య సేవలలో ఎటువంటి ఆటంకం కలగకూడదని సింగరేణి సంస్థ తరఫున తప్పకుండా అత్యవసర స్కానింగ్ మిషన్లు, ఆక్సిజన్ ప్లాంట్, ఎలక్ట్రిక్ జనరేటర్ లతో పాటుగా పేద ప్రజలకు వైద్యం అందించటానికి అవసరం ఉన్న వసతులను సమకూర్చుడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంతరావు, వైద్య సిబ్బంది ఆశ , శ్రీను , లత,షాహిన్, ఉమా, ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు యాకుబ్ పాషా, వీరస్వామి, రడం, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322. gmail.Thovvanews@gmail.com

Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.

FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146